
క్లుప్తంగా

భవనం పైకప్పు నుంచి ఊడుతున్న పెచ్చులు


ఊడుతున్న సిమెంట్ పెచ్చులు

కొత్తూరు: మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ధరణి రిజిస్ట్రేషన్లు జరిగే గది పైకప్పు నుంచి సిమెంట్ పెచ్చులు ఊడుతుంది. గతంలో శ్లాబ్ నుంచి ఇదే మాదిరిగా సిమెంట్ పెచ్చులు, పెచ్చులుగా ఊడితే అధికారులు వెంటనే మరమ్మతులు చేయించారు. తిరిగి అదే గదిలో శ్లాబ్ నుంచి సిమెంట్ పెచ్చులు ఊడి పడుతుండడంతో రిజిస్ట్రేషన్ల కోసం వచ్చే ప్రజలు, కార్యాలయంలో విధులు నిర్వహించే సిబ్బంది భయం.. భయంగా ఉండాల్సిన దుస్థితి నెలకొంది. సంబంధిత అధికారులు స్పందించి వెంటనే పైకప్పుకు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ఉర్దూ మీడియం పాఠశాలలను అభివృద్ధి చేయాలి

కొత్తూరు: మండలంలో కొనసాగుతున్న ఉర్దు మీడియం పాఠశాలలను మరింత అభివృద్ధి చేయాలని మైనార్టీ సంఘం నాయకుడు లతీఫ్ ఆదివారం ఒక ప్రకటనలో విద్యాశాఖ అధికారులను కోరారు. ప్రస్తుతం కొనసాగుతున్న పాఠశాలలకు స్వంత భవనాలు, తగినంత బోధన సిబ్బంది లేరని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంలో ఉన్నతాధికారులు స్పందించి ఉర్దుమీడియం పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని ఆయన కోరారు.

పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ


అన్నదానం చేస్తున్న వెంకట్‌నారాయణరెడ్డి

కేశంపేట: మండల పరిధిలోని నిర్దవెల్లి గ్రామంలో ఆదివారం పోచమ్మతల్లి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఎన్‌ఆర్‌ఐ గోగు వెంకట్‌నారాయణరెడ్డి అన్నదానం నిర్వహించారు. అనంతరం గోగు వెంకట్‌నారాయణరెడ్డి మాట్లాడుతూ గ్రామ దేవతలు ప్రజలను సుఖసంతోషలతో ఉంచాలని కోరారని చెప్పారు. ఈ కార్యక్రమంలో నిర్దవెల్లి, లేమామిడి సర్పంచులు పార్వతమ్మ, శ్రీశైలం గౌడ్, వెంకటయ్య, పల్లాటి కృష్ణయ్య, మన్మధ రెడ్డి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముద్దెంగూడలో ఘనంగా మల్లన్న బోనాలు


మల్లన్న బోనాల ర్యాలీ

షాబాద్: వర్షాలు పుష్కలంగా కురువాలి. పాడి, పంట బాగుండాలి. పిల్లజల్లాను సల్లంగా చూడాలే స్వామి..అంటూ షాబాద్ మండల పరిధిలోని ముద్దెంగూడ గ్రామంలో మల్లన్న దేవునికి ఆదివారం సాయంత్రం మహిళలు పెద్ద ఎత్తున బోనాలు సమర్పించారు. డోలు, డప్పు, భాజా భజంత్రీలతో గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగింపుగా వెళ్లి మల్లన్నకు మొక్కులు చెల్లించుకున్నారు. శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు, యువకుల కేరింతలతో గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుర్వ జయమ్మ, ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య, సుదర్శన్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మించాలని నిరసన

ప్రవీణ్‌కుమార్ సంఘీభావం


దీక్షలో పాల్గొన్న ప్రవీణ్‌కుమార్

ఆమనగల్లు: ఆమనగల్లు మండలం మేడిగడ్డ తండా నుంచి శంకరకొండ తండా రోడ్డులో ఉన్న కత్వ వాగుపై వెంటనే బ్రిడ్జి నిర్మించాలని మేడిగడ్డతండా గేటు వద్ద మేడిగడతండా, తండా, దయ్యాలబోడుతండా సామాయిపల్లితండా, కేశ్యతండా, శంకరకొండతండాలకు చెందిన పలువురు యువకులు దీక్ష చేపట్టారు. బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరైనా పనులు ఎందుకు చేపట్టడం లేదని వారు ప్రశ్నించారు. బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు కాగా ఏడాది క్రితం ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పనులకు శంకుస్థాపన చేశారు. పనులు చేపట్టకపోవడంతో వాగు ప్రవహించిన సమయంలో గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో వెంటనే బ్రిడ్జి నిర్మించాలని కోరుతూ యువకులు దీక్ష చేపట్టారు. మల్లేశ్‌నాయక్, ప్రశాంత్ నాయక్, కృష్ణనాయక్, జేపీఎల్ నరేశ్‌నాయక్, మహిపాల్, రాజునాయక్, నవీన్‌నాయక్, అంజ్యానాయక్, నందు తదితరులు పాల్గొన్నారు.

సంత.. చూడండి కాసింత

- రోడ్లపైనే దుకాణాలు
- పట్టించుకోని అధికారులు
- ఇబ్బందుల్లో జనం
- షెడ్లు నిర్మించాలని వేడుకోలు


కొందుర్గులోని పుల్సుమామిడిలో కూరగాయల సంత

కొందుర్గు: గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే వారంతపు సంతలకు భలే గిరాకి ఉంది. ఈ సంతల్లో అమ్మే కూరగాయలు తాజాగా ఉంటున్నాయి. కొనుగోలు దారులు ఈ సంతలను భేష్ అని కీర్తిస్తున్నారు. అదేవిధంగా నిత్యావసర సరుకులు చౌకగా లభిస్తున్నాయని పరిసర గ్రామాల ప్రజలు చెబుతున్నారు. రైతులు పండించిన కూరగాయలు, ఆకుకూరలను వారంతపు సంతలకు తీసుకెళ్లి రోడ్లపై పెట్టుకొని విక్రయిస్తున్నారు. కొందుర్గు మండల కేంద్రంతోపాటు పుల్సుమామిడి, తంగెళ్లపల్లి, ముట్పూర్ గ్రామాల్లో కూరగాయల సంతలు నిర్వహిస్తారు. జిల్లేడ్‌చౌదరిగూడ మండలంలోని చౌదరిగూడ, గాలిగూడ, జాకారం గ్రామాల్లో కూరగాయల సంతలు ఏర్పాటుచేస్తున్నారు. ఈ సంతలకు పరిసర గ్రామాల నుంచి వినియోగదారులు తరలివచ్చి కొనుగోలు చేస్తున్నారు. చౌదరిగూడ, పుల్సుమామిడి గ్రామాల్లో కూరగాయల దుకాణాలను రోడ్ల పైనే ఉంచి అమ్మకాలు చేపట్టడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని వారు వాపోయారు. ఈ క్రమంలో ప్రభుత్వం వారాంతపు సంతలకు ప్రత్యేకంగా స్థలాలు కేటాయించి షెడ్లు నిర్మించేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు. గతంలో కొందుర్గు, చౌదరిగూడ సంతల నిర్వహణకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారని అమ్మకం దారులు వివరించారు. ఈ క్రమంలో షెడ్ల నిర్మాణనికి నేటికి ఎలాంటి ఉత్తర్వులు అందలేదని ఆయా గ్రామాల పంచాయతీ అధికారులు పేర్కొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన


చేవెళ్ల: వైద్యశిబిరంలో పరీక్షలు చేయించుకుంటున్న స్థానికులు


మొయినాబాద్: సురంగల్‌లో వైద్య పరీక్షలు చేయించుకుంటున్న ప్రజలు

మొయినాబాద్: సురంగల్‌లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. ఈ నెల 17న ప్రధాని నరేంద్రమోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని బీజేపీ మండల నాయకుడు గుమ్మాళ్ల సీతారాంరెడ్డి ఆధ్వర్యంలో పద్మభాను ఎలక్ట్రో హోమియోపతి క్లినిక్ సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అవసరమైన వారికి సర్జికల్ పరికరాలు అందించడం కోసం పేర్లు నమోదు చేసుకున్నారు. వారికి 17న పరికరాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ యాదమ్మ, వార్డు సభ్యులు నారాయణరెడ్డి, డాక్టర్లు పద్మభాను, ఎండీ ఇషాక్, నందకిషోర్, గౌతంరెడ్డి, ప్రభుయాదవ్, రాజుయాదవ్, వినాయకరెడ్డి, పాండుయాదవ్, ప్రశాంత్‌గౌడ్, మహేందర్‌రెడ్డి, మల్లేశ్, వేణుగుప్తా, శివ పాల్గొన్నారు.

చేవెళ్లలో..

చేవెళ్ల: ఉచిత వైద్య శిబిరాలతో మెరుగైన వైద్యం అందజేయొచ్చని దామరగిద్ద మాజీ సర్పంచ్ మధుసూదన్‌గుప్తా తెలిపారు. చేవెళ్ల మండలంలోని దామరగిద్ద గ్రామంలో ఆదివారం శ్రీసాయి సేవా సమితి వనస్థలిపురం వారి సహకారంతో ఉచిత ఆరోగ్య వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి రోగులకు కావాల్సిన మందులను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పేదలకు ఇలాంటి వైద్య శిబిరాలతో ఎంతో మేలు కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డిశెట్టి ప్రభుగుప్తా, డాక్టర్లు వీర్రాజు, ఉపేందర్, ఆర్గనైజర్ కిషోర్‌బాబు, నారాయణ, సత్యనారాయణ, సురేందర్, రామక్రిష్ణ, మహేశ్, ఆనంద్, గ్రామస్తులు అంజయ్య, సంజీవ, పోచయ్య, నర్సింలు పాల్గొన్నారు.

70వ రోజుకు చేరిన దీక్షలు

తలకొండపల్లి: గట్టుఇప్పలపల్లిని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని జేఏసీ నాయకుడు రేణురెడ్డి డిమాండ్ చేశారు. గట్టుఇప్పలపల్లి గ్రామాన్ని మండలముగా ప్రకటించాలని చేపట్టిన రిలే నిరహార దీక్షలు ఆదివారానికి 70వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా రేణురెడ్డి మాట్లాడుతూ 70 రోజులుగా దీక్ష చేస్తున్నా ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు, దామోదర్, రామచంద్రయ్య, చంద్రయ్య, నరసింహ, ఈదమయ్య, మహేశ్, జంగయ్య, బాలయ్య, రాజు, మహేందర్, రాధాకృష్ణ, పవన్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షం


పొలంలో చేరిన వరద నీరు

మొయినాబాద్‌రూరల్: జిల్లా వ్యాప్తంగా పలు గ్రామాల్లో భారీ వర్షం కురిసింది. ఆదివారం ఒక్కసారిగా మేఘాలు మబ్బులు కమ్ముకున్నాయి. సాయంత్రమయ్యేసరికి జోరు వాన పడింది. ఉరుములు, మెరుపులతో కూడిన వాన దాదాపు రెండుగంటలపాటు పడింది. మండల పరిధిలోని చిన్నమంగళారం, వీరన్నపేట్, అప్పారెడ్డిగూడ, కనకమామిడి, హిమాయత్‌నగర్, అజీజ్‌నగర్, ఎన్కెపల్లి, బాకారంలో ఎడతెరిపి లేకుండా కురిసింది. రోడ్లపై వరద పారింది. పంటపొలాలు నీట మునిగాయి. జాతీయ రహదారిపై వర్షపు నీరు చేరింది. రోడ్లపై మోకాళ్లలోతు వరకు వర్షపు నీరు చేరడంతో వాహనాదారులు, ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు.

ఉత్సవాలకు విరాళం

కద్తాల్: పోచమ్మ బోనాల ఉత్సవాలకు, ఆలయ అభివృద్ధి కోసం రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్– గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు సంయుక్తంగా రూ.40 వేలు ఆర్థికసాయం ప్రకటించారు. ఆదివారం ట్రస్ట్ చైర్మన్‌లు జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్‌గుప్త ఆలయ నిర్వాహకులకు నగదు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధికి ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు. బోనాలను ఐక్యమత్యంతో నిర్వహించుకోవాలని సూచించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు దాతలను ఘనంగా సన్మానించారు. ఆలయ కమిటీ చైర్మన్ సత్యంయాదవ్, ఉప సర్పంచ్ రామకృష్ణ, మార్కెట్ డైరెక్టర్ లాయక్ అలీ, గౌడ సంఘం అధ్యక్షుడు మల్లేశ్‌గౌడ్, నరేందర్‌రెడ్డి, రాములు, శ్రీశైలం, పాల్గొన్నారు.

భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

చేవెళ్ల గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ రమాదేవి


ఉత్తమ ప్రిన్సిపాల్‌ను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ జాతీయ చైర్మన్ బాబూరావు

మొయినాబాద్‌రూరల్: విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ చేవెళ్ల గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ రమాదేవి అన్నారు. ఆదివారం రాష్ట్రస్థాయిలో సాంఘిక సంక్షేమ గురుకులాల ఉత్తమ ప్రిన్సిపాల్స్‌కు నిజామబాద్ పట్టణంలో హైదరాబాద్ లయన్స్ క్లబ్ ఉత్తమ ప్రిన్సిపాల్‌గా ఎంపిక చేసిన సందర్భంగా లయన్స్ క్లబ్ డైరెక్టర్ బాబూరావు సన్మానించారు. అనంతరం రమాదేవి మాట్లాడుతూ విద్యాబోధనలో సృజనాత్మకత ప్రక్రియలు, నూతన పద్ధతి, సామాజిక స్పృహ, బాధ్యత, పర్యావరణ పరిరక్షణ, పాఠశాల పరిశుభ్రతతో ప్రభుత్వం ద్వారా నిర్వహించే క్రీడల్లో విద్యార్థులకు మెళకువలు ఇస్తున్నామన్నారు. విద్యార్థులను అభివృద్ధి చేసేందుకు ఎల్లప్పుడు ప్రభుత్వ సూచనలు పాటిస్తానన్నారు. ఉత్తమ గురుకుల ప్రిన్సిపాల్‌గా ఎంపికైన రమాదేవికి గురుకులాల రీజినల్ కోఆర్డినేటర్ డాక్టర్ శారదావెంకటేశ్, కళాశాల, పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆమెకు అభినందనలు తెలిపారు.

కనీస సౌకర్యాలు కరువు


పిచ్చి మొక్కలతో నిండిన ఆసుపత్రి పరిసరాలు

- శంకర్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దుస్థితి
- ఆసుపత్రిలోకి వస్తున్న పాములు
- భయభ్రాంతులకు గురవుతున్న రోగులు
- అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా పరిసరాలు
- సేవలను మెరుగుపరచాలని స్థానికుల వేడుకోలు


శంకర్‌పల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

శంకర్‌పల్లి: రాష్ట్ర ప్రభుత్వం పారిశుద్ధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించడంతో ప్రతీ ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులకు నూతన హంగులతో ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేందుకు కృషి చేస్తుంది. ప్రతీ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అదించేందుకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తున్నామని చెబుతున్నా శంకర్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పారిశుద్ధ్యం పూర్తిగా కరువైంది. ఆసుపత్రి పరిసరాల్లో ముళ్ల పొదలు, పిచ్చి మొక్కలు పెరగడంతో విష పురుగులు, పాములు తిరుగుతున్నాయి. ఇటీవల రెండు సార్లు ఆసుపత్రిలోకి పాములు వచ్చిన సంఘటనలు కూడా చోటు చేసుకుంది. ఈ క్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రోగులు రావాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇక్కడ డ్రైనేజీ సమస్య ఉండటంతో దుర్వాసన వెదజల్లుతుంది. దీంతో ప్రసవానికి వచ్చే బాలింతల సంఖ్య కూడా తగ్గుతుందని ఆసుపత్రి సిబ్బందే చెబుతున్నారు. ఆసుపత్రి పరిసరాల్లో కనీసం విద్యుత్ దీపాలు కూడా లేవు. రాత్రి సమయంలో రోగులు, సిబ్బంది ఆసుపత్రికి వెళ్లాలంటే జంకుతున్నారు.

ప్రహరీ లేక ఇక్కట్లు..

ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రహరీ లేకపోవడంతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. ఇక్కడ యువకులు మద్యం సేవిస్తూ బాటిళ్లను ఆసుపత్రి పరిసరాల్లో పారవేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. మరి కొందరు ఈ పరిసరాలను అడ్డాగా ఎంచుకొని గంజాయి, హుక్కాలను తాగుతున్నారని వారు వాపోతున్నారు.

ఆసుపత్రిని సందర్శించిన జిల్లా వైద్యాధికారి..

శంకర్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి వెంకటేశ్వర్లు సందర్శించారు. ఆ సమయంలో ఆసుపత్రి గదిలో పాము కనిపించింది. వెంటనే పాములు పట్టే వారిని పిలిపించి పామును పట్టించారు. ఆసుపత్రి పరిసరాలను శుభ్రం చేయాలని సిబ్బందిని ఆదేశించారు.

మహిళలకు స్ఫూర్తి చాకలి ఐలమ్మ


షాబాద్: నివాళులర్పిస్తున్న రజకసంఘం జిల్లా అధ్యక్షుడు గద్దం చంద్రయ్య

షాబాద్: ప్రతీ మహిళ చాకలి ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకొని ఆమె అడుగుజాడల్లో నడవాలని రజకసంఘం జిల్లా అధ్యక్షుడు గద్దం చంద్రయ్య పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో, తాళ్లపల్లి గ్రామంలో చాకలి ఐలమ్మ వర్ధంతి నిర్వహించారు. ఆమె చిత్రపటానికి సర్పంచ్‌లు సుబ్రమణ్వేశ్వరి, పెంటయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ సాయుధ పోరాట వీరనారి విగ్రహాన్ని షాబాద్‌లో ఏర్పాటు చేస్తామన్నారు. తెలంగాణలో భూస్వామ్య వ్యవస్థను ఎదిరించిన వీరవనిత అని కొనియాడారు. నేటి మహిళలు ఆమెను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సురేశ్, రామ్మోహన్, నర్సింహులు, శ్రీశైలం, శ్రీకాంత్, హరికుమార్, శివకుమార్, శ్రీను, అంజయ్య, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

కొందుర్గులో..

కొందుర్గు: చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు కృషి చేయాలని రజక అభివృద్ధి సంఘం నాయకులు రామస్వామి అన్నారు. రజక అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గోపాల్, రాజు, అంజయ్య, అశోక్, శివలింగం, శంకర్, మల్లయ్య, స్వామి పాల్గొన్నారు.


కొందుర్గు: చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రజక అభివృద్ధి సంఘం నాయకులు

బోనాల ఉత్సవాలకు విరాళం


విరాళం అందజేస్తున్న దశరథ్, వెంకటేశ్‌గుప్తా

కద్తాల్: పోచమ్మ బోనాల ఉత్సవాలకు, ఆలయ అభివృద్ధి కోసం రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్– గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు సంయుక్తంగా రూ.40 వేలు ఆర్థికసాయం ప్రకటించారు. ఆదివారం ట్రస్ట్ చైర్మన్‌లు జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్‌గుప్త ఆలయ నిర్వాహకులకు నగదు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధికి ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు. బోనాలను ఐక్యమత్యంతో నిర్వహించుకోవాలని సూచించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు దాతలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోచమ్మ ఆలయ కమిటీ చైర్మన్ సత్యంయాదవ్, ఉప సర్పంచ్ రామకృష్ణ, మార్కెట్ డైరెక్టర్ లాయక్ అలీ, గౌడ సంఘం అధ్యక్షుడు మల్లేశ్‌గౌడ్, నాయకులు నరేందర్‌రెడ్డి, రాములు, శ్రీశైలం, నరేశ్ తదితరులు ఉన్నారు.

ఆర్థిక సాయం

కద్తాల్: మండలంలోని మద్రిపల్లి గ్రామానికి చెందిన వీరయ్య అనారోగ్యంతో శనివారం రాత్రి మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని ఆదివారం జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్ గుప్తా పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వార రూ.5 వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. పరామర్శించిన వారిలో రైతుబంధు మండల అధ్యక్షుడు జోగు వీరయ్య, సర్పంచ్ భాగ్యమ్మ, ఉప సర్పంచ్ ముత్యాలు, నాయకులు జంగయ్యగౌడ్, రాములు, సుమన్, మల్లేశ్, కిష్టయ్య, శంకరయ్య ఉన్నారు.

రానున్నది బీజేపీ ప్రభుత్వమే

తులసీరాం విజయ్‌కుమార్, కంజర్ల ప్రకాశ్


మిర్జాగూడలో మట్టి సేకరిస్తున్న బీజేపీ నాయకులు

శంకర్‌పల్లి: రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం వచ్చి తీరుతుందని, రాష్ట్రంలో జెండా ఎగురవేయడం ఖాయమని చేవెళ్ల సీనియర్ నాయకుడు వర్రి తులసీరాం విజయ్‌కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కంజర్ల ప్రకాశ్ పేర్కొన్నారు. ఆదివారం శంకర్‌పల్లి మండలంలోని మిర్జాగూడ గ్రామంలో 'మేర మిట్టి.. మేరా దేశ్' నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమరుల త్యాగఫలమే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటని వారు గుర్తు చేశారు. అమర వీరుల స్థూపాన్ని డిల్లీలో నిర్మించేందుకు ప్రతీ ఇంటినుంచి మట్టి సేకరిస్తున్నట్లు చెప్పారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమర వీరుల కుటుంబాలను తీరని అన్యాయం చేసిందన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణ పాఠం చెబుతారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ప్రభాకర్ రెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ ప్రతాప్‌రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకుడు ప్రభాకర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రాములుగౌడ్, ప్రధాన కార్యదర్శి రాజేందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సీతారాముల కళ్యాణం


స్వామివారి కల్యాణోత్సవంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి

శంషాబాద్ రూరల్ : మండలంలోని నర్కూడ శివారులోని అమ్మపల్లి (సీతారామచంద్రస్వామి) ఆలయంలో ఆదివారం మాస కల్యాణం వైభవంగా జరిగింది. స్వామివారి కల్యాణోత్సవానికి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సి.పార్థసారథి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. పునర్వసు నక్షత్రం సందర్భంగా ఇక్కడ ప్రతినెలా స్వామివారి కల్యాణం నిర్వహిస్తుంటారు. ఆలయ సంప్రదాయం ప్రకారం ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆయన కుటుంబసభ్యులతో కలిసి స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధికసంఖ్యలో కల్యాణానికి హాజరయ్యారు.

అధికారంలోకొస్తే సంక్షేమ పథకాలు

పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్


కేశంపేట: కాంగ్రెస్‌లో చేరిన నాయకులతో వీర్లపల్లి శంకర్

కేశంపేట: కాంగ్రెస్ అధికారంలోకొస్తే రూ. 500లకే గ్యాస్ సిలిండర్ ఇవ్వనున్నట్లు పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు. ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను రానున్న ఎన్నికల్లో ఓడించాలని ఆయన కోరారు. ఆదివారం చౌలపల్లి గ్రామానికి చెందిన పలువురు బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమం షాద్‌నగర్‌లోని శంకర్ గృహంలో నిర్వహించారు. బీఆర్‌ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీశైలం, వార్డు సభ్యులు రాములు, దర్శన్, మల్లయ్య, శేఖర్, చంద్రయ్య, కృష్ణయ్య, లక్ష్మయ్యలకు పార్టీ కండువాలు కప్పి శంకర్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడుతున్న కార్యకర్తలకు పార్టీ ఎల్లవేళల అండగా ఉంటుందన్నారు. గ్రామాల్లో ప్రతీ కార్యకర్త ఇంటింటికి వెళ్లి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయని విషయాన్ని వివరించాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకొచ్చిన వెంటనే అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు.

కొండారెడ్డిపల్లిలో...

మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో చౌడమ్మ, గొర్ల పోశమ్మ బోనాలను పురస్కరించుకొని పీసీసీ ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ పాల్గొని ప్రత్యేక పూజాలు నిర్వహించారు. నియోజకవర్గంలో ప్రజలు సుఖసంతోషాలతో ఉండేవిధంగా చూడాలని ఆయన కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గూడ వీరేశ్, రావుల పెంటయ్య, శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

మూడోసారి నమ్మితే మోసపోవడం ఖాయం

నందిగామ: బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని మూడోసారి నమ్మి అధికారం ఇస్తే ప్రజలు మోసపోవడం ఖాయమని శంకర్ ఆరోపించారు. నర్సప్పగూడ గ్రామంలో నిర్వహించిన 'తిరగబడదాం–తరిమి కొడదాం' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎన్నికల హామీలను అమలు చేయకుండా ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో ప్రజలే గుణపాఠం చెబుతారన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని నమ్మి అధికారం కట్టబెడితే అర్హులకు డబుల్ డబుల్‌బెడ్‌రూం ఇళ్లు, దళితులకు మూడెకరాల భూమి ఇవ్వకుండా మళ్లీ మోసం చేస్తారని విమర్శించారు. తొమ్మిదేళ్ల నుంచి రుణ మాఫీని పట్టించుకోని కేసీఆర్ ఎన్నికలు సమీపిస్తుండడంతో రుణమాఫీ చేస్తామని ప్రకటించడం హాస్యాస్పదమన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింహా్మయాదవ్, కావలికృష్ణ, కొమ్ముకృష్ణ, కుమార్‌స్వామిగౌడ్, నీరటి రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

నిజాం వ్యతిరేక ఉద్యమ నిర్మాత ఐలమ్మ

షాద్‌నగర్: తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతిని షాద్‌నగర్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఐలమ్మ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. సబ్బండ వర్గాల ఆత్మ గౌరవానికి, మహిళా చైతన్యానికి ప్రతీక చాకలి ఐలమ్మ అని శంకర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో బాబర్‌ఖాన్, రఘు, బాల్‌రాజ్‌గౌడ్, చల్లా శ్రీకాంత్‌రెడ్డి, కృష్ణ, సీతారాం, అశోక్, తదితరులు పాల్గొన్నారు.